విద్యార్థుల ఆలోచనల్లో మార్పు రావాలి

మాట్లాడుతున్న ప్రొఫెసర్ వాణి

డిచ్‌పల్లి, మార్చి 10 : ప్రస్తుత పోటీ ప్రపంచంలో ఎదుర్కొని నిలబడేందుకు విద్యార్థుల ఆలోచనల్లో మార్పు రావాలని అమెరికాకు చెందిన యూనివర్సిటీ ఆఫ్ టెన్నిస్ ప్రొఫెసర్, అకడమిక్ ఎడ్యుకేషన్ అడ్వైజర్ డాక్టర్ వాణి అన్నారు. టీయూలో 'విద్యార్థుల ఆలోచనలు – అవకాశాలు' అంశంపై యూనివర్సిటీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ప్రవీణ్ మామిడాల అధ్యక్షతన విస్తృతోపన్యాస కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆమె ప్రధానవక్తగా హాజరై మాట్లాడారు. విద్యార్థులు జీవితంలో విజయం సాధించాలంటే నిరంతర అధ్యయనం, బహుముఖ విషయాలపై అవగాహన కలిగి ఉండాలన్నారు. కార్యక్రమంలో లా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ప్రసన్నా రాణి, పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ హెడ్ డాక్టర్ నాగరాజు, చీఫ్ వార్డెన్ డాక్టర్ మహేందర్, అధ్యాపకులు పాల్గొన్నారు.

జీజీహెచ్ నుంచి ఆటో చోరీ : నిందితుడి అరెస్టు

వినాయక్‌నగర్, మార్చి 10 : నగరంలోని జిల్లా ప్రభుత్వ దవాఖాన నుంచి ఆటోను చోరీ చేసిన నిందితుడిని సోమవారం పట్టుకున్నట్లు వన్‌టౌన్ ఎస్‌హెచ్‌వో రఘుపతి తెలిపారు. కామారెడ్డి జిల్లా మద్నూర్ మండలం సుల్తాన్‌పేట్‌కు చెందిన అమృత్వార్ మోహన్ తన చిన్నమ్మను డెలివరీ కోసం ఈనెల 5న జీజీహెచ్‌కు ఆటోలో తీసుకువచ్చాడు. తర్వాతి రోజు ఉదయం ఆటో కనిపించకపోవడంతో పోలీసులకు ఫిర్యాదుచేశాడు. బోధన్ బస్టాండ్ వద్ద పోలీసులు సోమవారం వాహనాల తనిఖీ చేపట్టగా.. ఆటోతో అనుమానాస్పదంగా కనిపించిన ఖలీద్ బిన్ మహమ్మద్‌ను విచారించగా.. ఆటో చోరీ చేసినట్లు అంగీకరించాడని పోలీసులు తెలిపారు. ఆటోను స్వాధీనం చేసుకొని, నిందితుడిని రిమాండ్‌కు తరలించినట్లు ఎస్‌హెచ్‌వో తెలిపారు.

ఆత్మహత్యాయత్నం చేసిన యువకుడి మృతి

సిరికొండ, మార్చి 10 : అప్పుల బాధ తాళలేక గడ్డి మందు తాగిన యువకుడు చికిత్స పొందుతూ మృతిచెందినట్లు ఎస్సై రామ్ తెలిపారు. ఎస్సై కథనం ప్రకారం.. సిరికొండ మండలం ముషీర్‌నగర్‌కు చెందిన బట్టు మనోహర్ (24) అప్పుల బాధతో మద్యానికి బానిసై ఈనెల 7న పురుగుల మందు తాగాడు. కుటుంబీకులు మనోహర్‌ను ఎల్లారెడ్డిపేటలోని ఓ దవాఖానకు తరలించగా చికిత్స పొందుతూ మృతిచెందాడు. మృతుడి భార్య గౌతమి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేపడుతున్నట్లు ఎస్సై తెలిపారు.

డీఐఈవోను కలిసిన ప్రైవేట్ లెక్చరర్లు

ఖలీల్‌వాడి, మార్చి 10 : జిల్లా ఇంటర్మీడియట్ అధికారి రవికుమార్‌ను ఆయన కార్యాలయంలో ప్రైవేట్ లెక్చరర్స్ ఫోరం జిల్లా అధ్యక్షుడు లక్ష్మీనారాయణ భరద్వాజ్ ఆధ్వర్యంలో సోమవారం కలిసి వినతిపత్రాన్ని అందజేశారు. ప్రాక్టికల్ పరీక్షల్లో ప్రభుత్వ అధ్యాపకులతోపాటు తమకు కూడా ప్రాధాన్యమివ్వాలని కోరారు. స్పాట్ వాల్యుయేషన్ పూర్తయిన వెంటనే డబ్బులు ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో ప్రైవేట్ అధ్యాపకులు గజానంద్, ఓంశంకర్, సుభాష్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

నిజామాబాద్ సీపీగా సోమవారం బాధ్యతలు చేపట్టిన పి.సాయిచైతన్య, జిల్లా పంచాయతీ అధికారిగా బాధ్యతలు చేపట్టిన డి.శ్రీనివాస్‌రావు కలెక్టరేట్‌లో కలెక్టర్ రాజీవ్‌గాంధీ హన్మంతును కలిసి పుష్పగుచ్ఛాన్ని అందజేశారు. వారికి కలెక్టర్ అభినందనలు తెలిపారు. – కంఠేశ్వర్, మార్చి 10

'ప్రజావాణి'కి 95 ఫిర్యాదులు

ఫిర్యాదులు స్వీకరిస్తున్న కలెక్టర్ రాజీవ్‌గాంధీ హన్మంతు

కంఠేశ్వర్, మార్చి 10 : జిల్లాకేంద్రంలోని కలెక్టరేట్‌లో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 95 ఫిర్యాదులు వచ్చాయని కలెక్టర్ రాజీవ్‌గాంధీ హన్మంతు తెలిపారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను కలెక్టర్‌తోపాటు అదనపు కలెక్టర్లు అంకిత్, కిరణ్‌కుమార్, డీపీవో శ్రీనివాస్, ఆర్డీవో రాజేంద్రకుమార్, ఏసీపీ శ్రీనివాస్, మెప్మా పీడీ రాజేందర్‌కు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. అర్జీలను పరిశీలించి, సమస్యలను త్వరగా పరిష్కరించాలని సంబంధిత అధికారులకు కలెక్టర్ సూచించారు. కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

నవోదయ విద్యాలయాన్ని త్వరగా ఏర్పాటు చేయాలి

కంఠేశ్వర్, మార్చి 10 : జిల్లాలో నవోదయ విద్యాలయాన్ని త్వరగా ఏర్పాటు చేయాలని పీడీఎస్‌యూ నాయకులు ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ కిరణ్‌కు వినతిపత్రం అందజేశారు. జిల్లాకు నవోదయ విద్యాలయం మంజూరైనా ఇప్పటివరకు స్థల సేకరణ పూర్తి చేయలేదని, కాంగ్రెస్, బీజేపీ నేతలు నవోదయ విద్యాలయంపై రాజకీయం చేస్తూ కాలం వెల్లదీస్తున్నారని పేర్కొన్నారు. ఈ విద్యా సంవత్సరంలో తరగతులు ప్రారంభించేలా ఎంపీ అర్వింద్ చర్యలు తీసుకోవాలని కోరారు.

'అంగన్‌వాడీ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలి'

కంఠేశ్వర్, మార్చి 10 : తమ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ అంగన్‌వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ సీఐటీయూ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో అదనపు కలెక్టర్ అంకిత్‌కు అంగన్‌వాడీ ఉద్యోగులు సోమవారం వినతిపత్రం అందజేశారు. సీఐటీయూ నాయకుడు రమేశ్‌బాబు మాట్లాడుతూ.. 10 నెలలుగా అంగన్‌వాడీ సెంటర్ కిరాయిలు, కూరగాయల బిల్లులు ఇవ్వకపోవడంతో అంగన్‌వాడీ ఉద్యోగులపై భారం పడి వేతనాల నుంచి ఖర్చులు పెట్టుకునే పరిస్థితులు ఏర్పడ్డాయని అన్నారు. బోధన్ ప్రాంతంలోని కొన్ని ప్రాజెక్టులకు నాలుగేండ్ల నుంచి వంటగ్యాస్ బిల్లులు చెల్లించకపోవడంతో అంగన్‌వాడీ ఉద్యోగులు వారి వేతనాల నుంచి వంటగ్యాస్ తీసుకువస్తున్నారని, సమస్యలు పరిష్కరించాలని కోరారు. యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి స్వర్ణ, నాయకులు వాణి, రాజ్యలక్ష్మి పాల్గొన్నారు.

విద్యార్థిని ఢీకొట్టిన ఆటో

- **తీవ్రగాయాలతో దవాఖానలో చేరిన బాలుడు**

వినాయక్‌నగర్, మార్చి 10 : పాఠశాలకు వెళ్తున్న ఓ విద్యార్థిని అతివేగంగా వచ్చిన ఆటో రిక్షా ఢీ కొట్టడంతో తీవ్రగాయాలపాలైన ఘటన సోమవారం ఉదయం చోటు చేసుకున్నది. స్థానికులు బాలుడి బంధువులు తెలిపిన వివరాల ప్రకారం.. ముబారక్‌నగర్‌కు చెందిన కౌశిక్ కాకతీయ ఒలంపియాడ్ పాఠశాలలో 8వ తరగతి చదువుతున్నాడు. సదరు బాలుడు ఉదయం సైకిల్‌పై పాఠశాలకు వెళ్తుండగా కంఠేశ్వర్ మీ సేవా కేంద్రం వద్ద ఆటో రిక్షా ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో విద్యార్థికి తీవ్రగాయాలయ్యాయి. స్థానికులు బాలుడిని నగరంలోని ఓ ప్రైవేటు దవాఖానకు తరలించారు. బాలుడికి బలమైన గాయాలయ్యాయని, 24 గంటల పాటు అబ్జర్వేషన్‌లో ఉంచుతామని డాక్టర్లు సూచించారని బాలుడి కుటుంబీకులు తెలిపారు. విద్యార్థి తండ్రి ప్రసాద్ త్రీ టౌన్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు.

కొనసాగుతున్న నిరవధిక దీక్ష

పాతంగల్/ ఆర్మూర్ టౌన్, మార్చి 10 : ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించాలని డిమాండ్ చేస్తూ ఎమ్మార్పీఎస్ నాయకులు చేపట్టిన నిరవధిక దీక్ష సోమవారం రెండో రోజుకు చేరుకున్నది. పాతంగల్‌లో ఎమ్మార్పీఎస్ జిల్లా సహాయ కార్యదర్శి పోచీరాం, మండల అధ్యక్షుడు యాదవరావు ఆధ్వర్యంలో, ఆర్మూర్‌లో నియోజకవర్గ ఇన్‌చార్జి మైలారం బాలు ఆధ్వర్యంలో నాయకులు దీక్షలో పాల్గొన్నారు. ఎస్సీ వర్గీకరణను ఏ, బీ, సీ, డీలుగా విభజించాలని డిమాండ్ చేస్తూ ధర్పల్లి మండల కేంద్రంలో మండల ఇన్‌చార్జి రాజేందర్ మాదిగ ఆధ్వర్యంలో డప్పుల ప్రదర్శన చేపట్టారు.

నిరవధిక దీక్షలో పాల్గొన్న ఎమ్మార్పీఎస్ నాయకులు

కాలిన గాయాలతో ఆర్మీ జవాన్ మృతి

- **అంత్యక్రియల్లో పాల్గొన్న ఆర్మీ అధికారులు**

నివాళులర్పిస్తున్న ఆర్మీ అధికారులు, ఇన్‌సెట్‌లో ప్రమోద్ (ఫైల్)

సిరికొండ, మార్చి 10 : మండల కేంద్రానికి చెందిన ఆర్మీ జవాన్ కాసుల ప్రమోద్ కాలిన గాయాలతో చికిత్సపొందుతూ శనివారం రాత్రి మృతిచెందాడు. సిరికొండ మండల కేంద్రంలో సోమవారం అంత్యక్రియలు నిర్వహించగా.. ఆర్మీ అధికారులు జవాన్లు హాజరై నివాళులర్పించారు. మూడు సంవత్సరాల క్రితం ఆర్మీ విధుల్లో చేరిన ప్రమోద్.. 45 రోజుల సెలవుపై స్వగ్రామమైన సిరికొండకు వచ్చాడు. తన మిత్రులను కలిసేందుకు ఈనెల ఒకటిన హైదరాబాద్‌కు వెళ్లగా.. అక్కడ అగ్ని ప్రమాదంలో 60 శాతం కాలిన గాయలు కాగా మిత్రులు గాంధీ దవాఖానకు తరలించారు. అనంతరం హైదరాబాద్‌లోని మిలిటరీ దవాఖానకు తరలించగా చికిత్స పొందుతూ మృతిచెందాడు. ప్రమోద్ మృతితో సిరికొండలో విషాదఛాయలు అలుముకున్నాయి.

విద్యార్థులకు కళ్లద్దాల పంపిణీ

విద్యార్థినికి కళ్లజోడును అందజేస్తున్న డీఎంహెచ్‌వో రాజశ్రీ

ఖలీల్‌వాడి, మార్చి 10 : ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యార్థులకు ఇటీవల నిర్వహించిన కంటి పరీక్షల్లో దృష్టిలోపమున్న వారికి రాష్ట్ర ప్రభుత్వం ఉచితంగా కళ్లద్దాలను పంపిణీ చేసింది. మొదటి విడుతలో భాగంగా 1,277 కళ్లద్దాలు జిల్లాకు పంపించారు. ఇందులో భాగంగా కంజరలోని తెలంగాణ సోషల్ వెల్ఫేర్ స్కూల్ (బాలికల) పాఠశాల/ కళాశాలలో విద్యార్థులకు జిల్లా వైద్యారోగ్యాధికారి డాక్టర్ రాజశ్రీ కంటి అద్దాలు సోమవారం పంపిణీ చేశారు. జిల్లావ్యాప్తంగా ఆర్‌బీఎస్‌కె బృందాల ద్వారా కళ్లజోళ్ల పంపిణీ చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా వ్యాధి నిరోధక టీకాల అధికారి డాక్టర్ అశోక్, స్కూల్ ప్రిన్సిపాల్ విజయ, మేనేజర్ సచిన్, డాక్టర్ మాధవి, డాక్టర్ సందీప్, కరీం, సంధ్య, నర్సవ్వ, రఘుపతి, నాగరాజు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న ఇంటర్ పరీక్షలు

ఖలీల్‌వాడి, మార్చి 10 : జిల్లాలో ఇంటర్మీడియట్ పరీక్షలు కొనసాగుతున్నాయి. సోమవారం సెకండియర్ విద్యార్థులకు ఇంగ్లిష్ పరీక్ష నిర్వహించారు. జిల్లాలో మొత్తం 16,297 మంది విద్యార్థులు పరీక్ష రాయాల్సి ఉండగా 15,880 మంది (97.4 శాతం) విద్యార్థులు హాజరయ్యారని, మొత్తం 417 మంది విద్యార్థులు గైర్హాజరైనట్లు జిల్లా ఇంటర్ విద్యాధికారి తిరుమలపూడి రవికుమార్ వెల్లడించారు. ఇంటర్ బోర్డు పరీక్షల విభాగం నుంచి విశ్వేశ్వర్ బృందం పలు పరీక్షా కేంద్రాలను తనిఖీ చేసి సమీక్షించింది.

టీయూలో అక్రమ నియామకాలు రద్దు చేయాలి

- **వామపక్ష విద్యార్థి సంఘాల డిమాండ్**

వీసీ చాంబర్ ఎదుట నిరసన తెలుపుతున్న విద్యార్థి సంఘాల నాయకులు

డిచ్‌పల్లి, మార్చి 10 : తెలంగాణ యూనివర్సిటీలో వివిధ విభాగాల్లో అక్రమంగా చేపట్టిన గెస్ట్ ఫ్యాకల్టీ నియామకాలను రద్దు చేసి, మళ్లీ నోటిఫికేషన్ విడుదల చేయాలని వామపక్ష విద్యార్థి సంఘాలు డిమాండ్ చేశాయి. పీడీఎస్‌యూ, ఏఐఎస్‌ఎఫ్, ఎస్‌ఎఫ్‌ఐ ఆధ్వర్యంలో టీయూ ఉపకులపతి చాంబర్ ఎదుట సోమవారం ధర్నా చేశారు. ఈ సందర్భంగా విద్యార్థి సంఘాల జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు నరేందర్, కర్క గణేశ్, రఘురాం, శివ మాట్లాడుతూ.. ఫిబ్రవరి 24, 2025న తెలుగు, ఇంగ్లిష్, ఫార్మాస్యూటికల్ కెమిస్ట్రీ, సోషల్ వర్క్ డిపార్ట్‌మెంట్‌లో గెస్ట్ ఫ్యాకల్టీ కోసం యూనివర్సిటీ రిజిస్ట్రార్ నోటిఫికేషన్ విడుదల చేశారని తెలిపారు. నియామకాలు నిబంధనల ప్రకారం జరగలేదని, పత్రికా ప్రకటన ద్వారా తెలిపి అర్హులైన నిరుద్యోగులకు ఉద్యోగాలు అందేలా నియామకాలు చేపట్టాలని డిమాండ్ చేశారు.

'పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలి'

ఖలీల్‌వాడి, మార్చి 10 : రైతాంగం పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలని రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు కంజర భూమయ్య డిమాండ్ చేశారు. రైతు సంఘం జిల్లా 3వ మహాసభలు నగరంలోని రైస్‌మిల్ ఫిట్టర్ యూనియన్ ఏఐటీయూసీ కార్యాలయంలో సోమవారం నిర్వహించారు. సీపీఐ జిల్లా కార్యదర్శి సుధాకర్ మాట్లాడుతూ.. ప్రభుత్వాలు రైతులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. రైతు సంఘం రాష్ట్ర మహాసభలు ఈనెల 25 నుంచి 27 వరకు కొనసాగుతాయని తెలిపారు. అనంతరం అధ్యక్ష, కార్యదర్శులుగా రాజారెడ్డి, రాజేశ్వర్‌తోపాటు 9 మందితో ఆఫీస్ బేరర్స్, 21 మందితో నూతన కమిటీని ఎన్నుకున్నారు.

గిరిజన సంక్షేమ డిగ్రీ కళాశాలలో అకడమిక్ ఆడిట్

ఖలీల్‌వాడి, మార్చి 10 : నగర శివారులోని నాగారంలో ఉన్న గిరిజన సంక్షేమ మహిళా డిగ్రీ కళాశాలలో తెలంగాణ యూనివర్సిటీ అధ్యాపకుల బృందం సోమవారం తనిఖీ చేసింది. యూనివర్సిటీ వైస్ చాన్స్‌లర్ ఆదేశాల మేరకు ప్రొఫెసర్లు లావణ్య, అపర్ణ, ఘంటా చంద్రశేఖర్, సంపత్, అతీఖ్, రాంబాబు అకడమిక్ ఆడిట్ నిర్వహించారు. అధ్యాపకులు విద్యాబోధనలో అనుసరిస్తున్న విధానాలను పరిశీలించారు. అనంతరం కళాశాల ప్రచురించిన వార్షిక సంచికను విడుదల చేశారు. డాక్టర్ సైదా జైనబ్, అధ్యాపకులు పాల్గొన్నారు.

సంక్షిప్తంగా...

- **కొత్తపల్లిలో ఎన్‌సీడీ సర్వే :** కోటగిరి, మార్చి 10 : మండలంలోని కొత్తపల్లి గ్రామంలో ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో స్థానిక వైద్య సిబ్బంది ఎన్‌సీడీ సోమవారం సర్వే నిర్వహించారు. ఇంటింటికీ తిరిగి బీపీ, షుగర్‌తో పాటు ఇతర వ్యాధులకు సంబంధించిన పరీక్షలు చేసి, వివరాలు నమోదు చేశారు. కార్యక్రమంలో ఏఎన్ఎం ప్రమీల, ఎంఎల్‌హెచ్‌పీ రమణి, ఆశ కార్యకర్తలు శిల్ప, పంచశీల తదితరులు పాల్గొన్నారు.
- **చందూర్ పాఠశాలలో గ్రంథాలయం ప్రారంభం :** చందూర్, మార్చి 10 : మండలకేంద్రంలోని ప్రాథమిక పాఠశాలలో గ్రంథాలయాన్ని ఎంఈవో శ్రీనివాస్‌రెడ్డి, ఎంపీడీవో నీలావతి, తహసీల్దార్ శాంత, ఎంపీవో మధురిమ సోమవారం ప్రారంభించారు. అనంతరం అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని హెచ్ఎం ఆధ్వర్యంలో ఎంపీడీవో నీలావతి, తహసీల్దార్ శాంత, ఎంపీవో మధురిమను సన్మానించారు. కార్యదర్శులు శ్రీనివాస్, దుర్గాప్రసాద్, ఉపాధ్యాయులు వరప్రసాద్, ఉపేందర్‌రెడ్డి పాల్గొన్నారు.
- **నర్సరీ పరిశీలన -** ధర్పల్లి, మార్చి 10 : మండలంలోని హొన్నాజీపేట గ్రామ నర్సరీని ఎంపీడీవో బాలకృష్ణ సోమవారం పరిశీలించారు. ఎండలు తీవ్రమవుతున్నందున మొక్కలు ఎండిపోకుండా చూడాలని ఫీల్డ్ అసిస్టెంట్, కార్యదర్శులకు సూచించారు. విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఆయన వెంట ఫీల్డ్ అసిస్టెంట్లు ఉన్నారు.
- **ఇందిరమ్మ ఇండ్ల దరఖాస్తులపై విచారణ -** ధర్పల్లి, మార్చి 10 : ఇందిరమ్మ ఇండ్ల దరఖాస్తులపై ఎంపీడీవో బాలకృష్ణ సోమవారం విచారణ చేపట్టారు. మండలంలోని వాడి గ్రామంలో దరఖాస్తు చేసుకున్న వారి ఇండ్ల వద్దకు వెళ్లి విచారణ చేపట్టారు. అనంతరం వాడి ప్రభుత్వ పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. మెనూ ప్రకారం కోడిగుడ్డు పెట్టాలని, ఎందుకు పెట్టలేదని నిర్వాహకులను ప్రశ్నించారు. బర్డ్‌ఫ్లూ ఉన్నందున సరఫరా లేదని నిర్వాహకులు తెలిపారు. కోడిగుడ్డుకు బదులుగా ఇతర ఆహార పదార్థాలను అందించాలని సూచించారు.
- **స్థలాలు కబ్జా చేస్తున్నారని ఫిర్యాదు -** పొతంగల్, మార్చి 10 : పేదలకు కేటాయించిన ఇండ్ల స్థలాలను ఓ ప్రజాప్రతినిధి తన అనుచరులతో కలిసి కబ్జా చేస్తున్నాడని ఆరోపిస్తూ మండలంలోని సుంకిని గ్రామస్తులు తహసీల్దార్ గంగాధర్‌కు సోమవారం వినతిపత్రం అందజేశారు. కబ్జా చేసిన స్థలాలను చదును చేస్తున్నారని అక్రమాలకు గురికాకుండా చూడాలని కోరారు.
- **సబ్ స్టేషన్‌లో బ్రేకర్ ఏర్పాటు -** సారంగాపూర్, మార్చి 10 : విద్యుత్ సరఫరాలో అంతరాయం లేకుండా ఉండేందుకు రూరల్ మండలం సారంగాపూర్ గ్రామంలోని విద్యుత్ సబ్‌స్టేషన్‌లో బ్రేకర్‌ను సోమవారం ఏర్పాటు చేశారు. బ్రేకర్‌ను విద్యుత్ శాఖ డీఈ ఉత్తమ్ జాడే, ఏడీఈ బాలేశ్‌కుమార్, ఏఈ శ్రీనివాస్ ప్రారంభించారు. కార్యక్రమంలో గ్రామపెద్దలు శ్రీనివాస్‌గౌడ్, అక్బర్ నవాజుద్దీన్, సుదర్శన్, హరిచంద్, అఫ్సర్, గులాబ్‌సింగ్, రాంసింగ్, సిబ్బంది సంజీవ్‌కుమార్ పాల్గొన్నారు.

మరమ్మతు చేశారు.. గుంతను మరిచారు

మరమ్మతు కోసం తవ్వి పూడ్చి వేయకుండా వదిలేసిన గుంత

నవీపేట, మార్చి 10: మండల కేంద్రంలోని శివాజీనగర్‌లో మిషన్ భగీరథ పైప్‌లైన్‌కు లీకేజీ ఏర్పడగా జీపీ సిబ్బంది మూడు రోజుల క్రితం మరమ్మతులు పూర్తి చేశారు. గుంతను పూడ్చివేయకుండా అలాగే వదిలేశారు. ఈ మార్గంలో రోజూ విద్యార్థులు వెళ్తుంటారని, ప్రమాదం పొంచి ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మిషన్ భగీరథ ఏఈ రామును వివరణ కోరగా ప్రభుత్వం మిషన్ భగీరథ తాగునీటి సరఫరా నిర్వహణ బాధ్యతను గ్రామ పంచాయతీలకు అప్పగించిందని అన్నారు. మిషన్ భగీరథ పథకంలో మేజర్ పనులు తమ శాఖ ద్వారా చేస్తామని, చిన్న రిపేర్లు గ్రామ పంచాయతీ అధికారులు చేసుకోవాల్సి ఉందని అన్నారు. పైప్‌లైన్ మరమ్మతు కోసం తవ్విన గుంతను జీపీ సిబ్బందితో పూడ్చి వేయిస్తామని అన్నారు.

ప్రభుత్వ పాఠశాలలో రోబోటిక్స్ ప్రదర్శనలు

ప్రదర్శనను పరిశీలిస్తున్న అన్విసోల్ సీఈవో శ్రీశైల్ దేశ్‌పాండే

బోధన్, మార్చి 10: బోధన్ పట్టణం తట్టికోట్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో సోమవారం అన్విసోల్ సాఫ్ట్‌వేర్ కంపెనీ ఆధ్వర్యంలో రోబోటిక్స్ ప్రదర్శన నిర్వహించారు. ఈ ప్రదర్శనకు ముందు ఐదు రోజులపాటు ఈ కంపెనీ ప్రతినిధులు ఆ హైస్కూల్ విద్యార్థులకు రోబోటిక్స్‌పై శిక్షణ ఇచ్చారు. శిక్షణ అనంతరం సోమవారం ఎగ్జిబిషన్‌లో విద్యార్థులు రూపొందించిన రోబోటిక్ ఉత్పత్తులను ప్రదర్శించారు. అన్విసోల్ వ్యవస్థాపకుడు, సీఈవో శ్రీశైల్ దేశ్‌పాండే మాట్లాడుతూ తమ కంపెనీ సేల్స్‌ఫోర్స్, ఇంప్లిమెంటేషన్, కన్సల్టింగ్ సపోర్టు సేవలను అందిస్తున్నదని, సామాజిక బాధ్యతగా ప్రభుత్వ హైస్కూల్ విద్యార్థులకు రోబోటిక్స్ శిక్షణ ఇవ్వడం సంతోషాన్ని ఇచ్చిందన్నారు. కార్యక్రమంలో అన్విసోల్ సీఎస్ఆర్ హెడ్ సతీశ్ ఇనాని, కంపెనీ కో–ఆర్డినేటర్ సాయిగౌడ్, విద్యార్థులకు శిక్షణ ఇచ్చిన భూమిరెడ్డి అభినయ్‌రెడ్డి, ఎర్ర సాయి గణేశ్, సాయికృష్ణ, రాజశేఖర్‌రెడ్డి, హైస్కూల్ హెచ్ఎం ఎ.కిశోర్‌కుమార్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

'ఉపాధి'లో పొరపాట్లు చేసిన వారికి జరిమానా

మాక్లూర్, మార్చి 10: ఉపాధిహామీ పనుల్లో మూడు నాలుగు జీపీల్లో పొరపాట్లు చోటుచేసుకోగా బాధ్యులకు జరిమానా విధించినట్లు డీఆర్డీవో సాయాగౌడ్ తెలిపారు. మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఉపాధిహామీ సామాజిక తనిఖీ ప్రజావేదిక సోమవారం నిర్వహించారు. ఈ యేడాదిలో చేపట్టిన పనులు, వాటికి మంజూరు చేసిన నిధులను సామాజిక తనిఖీ బృందం సభ్యులు గ్రామాల వారీగా వివరించారు. డీఆర్డీవో మాట్లాడుతూ ఆన్‌లైన్‌లో వచ్చిన సమస్యతో కూలీలకు డబ్బుల చెల్లింపుల్లో జాప్యం ఏర్పడిందని గుర్తించామని అన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో లక్ష్మారెడ్డి, ఎంపీవో శ్రీనివాస్, ఎస్ఆర్‌పీ సుశీల, ఏపీవో ఓంకార్, టీఏలు, ఎఫ్ఏలు, జీపీ కార్యదర్శులు పాల్గొన్నారు.

గాండ్లపేట్‌లో సామాజిక తనిఖీ గ్రామసభ

మోర్తాడ్, మార్చి10: మోర్తాడ్ మండలం గాండ్లపేట్ గ్రామంలో ఉపాధిహామీ పథకం 16వ విడుత సామాజిక తనిఖీ గ్రామ సభను ఎంపీడీవో తిరుమల ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించారు. కార్యక్రమంలో గతేడాది ఉపాధిహామీ పథకంలో చేపట్టిన పనుల వివరాలను చదివివినిపించారు. ఉపాధిహామీ పథకంలో లోపాలను సరిదిద్దుకోవాలని ఎంపీడీవో సూచించారు. కార్యక్రమంలో జీపీ కార్యదర్శి విజయ్, ఫీల్డ్‌అసిస్టెంట్ సంతోష్ పాల్గొన్నారు.

విగ్రహాల ముసుగుల తొలగింపు

ఆర్మూర్‌టౌన్, మార్చి9: 'కోడ్ ముగిసినా తొలగని ముసుగులు' శీర్షికన సోమవారం 'నమస్తేతెలంగాణ'లో ప్రచురితమైన కథనానికి మున్సిపల్ అధికారులు స్పందించారు. పట్టణంలోని కింది బజార్‌లో ఉన్న జవహర్ లాల్ నెహ్రూ విగ్రహానికి, దోబీ ఘాట్ వద్ద యాల రాములు విగ్రహానికి ఎన్నికల కోడ్ సందర్భంగా గతనెలలో ముసుగులు వేశారు. కోడ్ ముగిసినా ముసుగులను తొలగించడం లేదంటూ కథనం ప్రచురితం కావడంతో అధికారులు స్పందించి సిబ్బందితో ముసుగులను తొలగించారు. దీంతో కాలనీవాసులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.


నెహ్రూ విగ్రహానికి తొలగిన ముసుగు

అల్జాపూర్ శివారులో చిరుత సంచారం

నవీపేట, మార్చి 10: మండలంలోని యంచ పరిధిలో ఉన్న అల్జాపూర్ శివారులో చెరువు వద్ద చిరుత పులి సంచరించినట్లు సోమవారం ఫారెస్టు అధికారులు గుర్తించారు. గ్రామస్తులు కథనం ప్రకారం.. ఉదయం ఆరు ఆరున్నర గంటలకు పొలం వైపు వెళ్లిన గ్రామానికి చెందిన రైతులు గంగాధర్, వీరన్న చిరుత పులి పాద ముద్రలను గుర్తించి మాజీ సర్పంచ్ లహరి ప్రవీణ్‌కు సమాచారం అందించారు. మాజీ సర్పంచ్ భర్త ప్రవీణ్ స్పందించి ఫారెస్టు రెంజ్ ఆఫీసర్ సంజీవ్‌గౌడ్‌కు సమాచారం అందించారు. దీంతో ఫారెస్టు బీట్ ఆఫీసర్ సుధీర్‌కుమార్, సెక్షన్ ఆఫీసర్ జహూర్ ఉల్ హక్ చిరుత సంచరించిన ప్రాంతాన్ని సందర్శించారు. పాద ముద్రలను స్కేల్‌తో కొలిచి చిరుత పులి అని నిర్ధారించారు. ప్రస్తుతం చిరుత పాద ముద్రలను బట్టి చూస్తే మూడేండ్ల వయస్సు ఉందని అన్నారు. చిరుత పులి సంచరిస్తున్నట్లు తెలియడంతో అల్జాపూర్, యంచ గ్రామాల ప్రజలు భయాందోళకు గురవుతున్నారు. ఏడాదిన్నర క్రితం ఇదే ప్రాంతంలో చిరుత సంచరించగా ఫారెస్టు అధికారులు బోను ఏర్పాటు చేసి పట్టుకున్నారు. ప్రస్తుతం కూడా బోను ఏర్పాటు చేసి చిరుతను పట్టుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (భారత ప్రభుత్వరంగ సంస్థ)
అసెట్ రికవరీ శాఖ
249/3RT, మొదటి అంతస్తు, S.R.నగర్ మెయిన్ రోడ్, హైదరాబాద్-500038

ఇ–వేలం అమ్మకం ప్రకటన
(సెక్యూరిటీ ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్, 2002లోని రూల్ 8(6)కు నిబంధన చూడండి)

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(6)కు నిబంధనతో చదువబడే సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ-వేలం అమ్మకం ప్రకటన.
దిగువ తెలిపిన రుణగ్రహీత(లు) మరియు హామీదారు (లు) నుండి యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియాకు దిగువ తెలిపిన బకాయిలు రాబట్టుకొనుట కొరకు సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తనఖా పెట్టిన/ఛార్జ్ చేసిన, **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా** (సెక్యూర్డ్ క్రెడిటార్) అధీకృత అధికారిచే లాంఛనప్రాయ/భౌతిక స్వాధీనం చేసుకోబడిన దిగువ వివరించిన స్థిరాస్తి **"ఎక్కడ ఎలా ఉన్నది అక్కడ అలా"** మరియు **"అక్కడ ఏమున్నదో అదే"** ప్రాతిపదికన దిగువ తెలిపిన తేదీన విక్రయించబడుతుందని సాధారణ ప్రజానీకానికి మరియు ముఖ్యంగా రుణగ్రహీత/లు మరియు హామీదారు/లకు ఇందుమూలముగా తెలియజేయడమైనది. రిజర్వు ధర, బయానా దిగువ తెలియజేయబడినవి:
రుణగ్రహీత /తనఖాదారు పేరు మరియు చిరునామా: 1(a) **M/s ఎలక్ట్రానిక్స్ బజార్ ప్లాజా,** Mpl.No.5-6-6, ద్వారకానగర్, పోచమ్మ గల్లీ, నిజామాబాద్–503001. **భాగస్తులు: శ్రీమతి ప్రియా చందోక్ & శ్రీమతి శీతల్ చందోక్,**1(b) **M/s ఎలక్ట్రానిక్స్ బజార్ ప్రీమియం,** షాప్ నం. 39 & 40, ఖలీల్‌వాడి గ్రౌండ్ కాంప్లెక్స్, వినాయక్‌నగర్, హైదరాబాద్ రోడ్, నిజామాబాద్–503001. (ప్రొప్రయిటర్ శ్రీ అమిత్ చందోక్), 1(c) **శ్రీ అమిత్ చందోక్ తండ్రి సత్యపాల్ చందోక్,** డి.నం.503 &504, ప్రభుఛాయా అపార్ట్‌మెంట్స్, వినాయక్‌నగర్, నిజామాబాద్–503001. పార్ట్‌నర్స్: 2(a) **శ్రీమతి ప్రియా చందోక్ భర్త శ్రీ అమిత్ చందోక్,** డి.నం. డి.నం.503 &504, ప్రభుఛాయా అపార్ట్‌మెంట్స్, వినాయక్‌నగర్, నిజామాబాద్, 2(b) **శ్రీమతి శీతల్ చందోక్ భర్త శ్రీ ఆశీష్ చందక్,** డి.నం.503 &504, ప్రభుఛాయా అపార్ట్‌మెంట్స్, వినాయక్‌నగర్, నిజామాబాద్–503001.2(c) **శ్రీ అమిత్ చందోక్ తండ్రి సత్యపాల్ చందోక్,** డి.నం.503 &504, ప్రభుఛాయా అపార్ట్‌మెంట్స్, వినాయక్‌నగర్, నిజామాబాద్–503001. గ్యారంటార్ కమ్ తనఖాదారు: 2(f) **శ్రీ ఆశీష్ చందోక్ తండ్రి సత్యపాల్ చందోక్,** ఫ్లాట్ నం. 503 & 504, ప్రభుఛాయా అపార్ట్‌మెంట్స్, వినాయక్‌నగర్, నిజామాబాద్–503001.
స్థిర సెక్యూర్డ్ ఆస్తిని విక్రయించుట ద్వారా రాబట్టుకోవలసిన సెక్యూర్డ్ రుణం: 31-12-2024 నాటికి రూ. 3,72,35,403.89 పై. మరియు తదుపరి వడ్డీ, వ్యయాలు మరియు ఖర్చులు.

విక్రయించబడు స్థిర సెక్యూర్డ్ ఆస్తుల వివరణ
శ్రీ ఆశీష్ చందోక్‌కు చెంది ఉండి 44.75 చ.గజాల అవిభాజ్య వాటాతో మొత్తం బిల్టప్ ఏరియా 1897 చ.అ., నిజామాబాద్, వినాయక్‌నగర్, గణేష్ కాలనీ, రోడ్ నం. 5, బ్లాక్ నం.1, వార్డ్ నం.1లో సర్వే నం. 344, 345లో ప్లాట్ నంబర్లు, 1,2,3,4, ప్రభుఛాయా అపార్ట్‌మెంట్స్, 4వ అంతస్తు, నివాస ఫ్లాట్ నం. 503 & 504. సరిహద్దులు: పోర్షన్ ఫ్లాట్ నం. 503 & 504 సరిహద్దులు: ఉత్తరం: కామన్ కారిడార్ మరియు ఫ్లాట్ నంబర్లు 505, 506, దక్షిణం: ఖాళీ, తూర్పు: స్టెయిర్ కేస్ మరియు ఫ్లాట్ నం. 502, పడమర: ఖాళీ.
సేల్ డీడ్ డాక్యుమెంట్ నెం.9603/2002, Jt-SRO, నిజామాబాద్ వద్ద రిజిస్టర్ అయినది.
గూగుల్ కో-ఆర్డినేట్స్ : 18.662686, 78.108167

రిజర్వు ధర: రూ. 34,50,000/- బయానా: రూ. 3,45,000/- బిడ్ పెంపుదల: రూ. 34,500/-

ఇ–వేలం తేది & సమయం: 27-03-2025న మ. 12.00 గం. నుండి సా. 5.00 గం.వరకు
(10 నిమిషాల అపరిమిత ఆటో ఎక్స్‌టెన్షన్స్‌తో) ఇ–వేలం వెబ్‌సైట్ : https://baanknet.com

బయానా దాఖలు కొరకు ఆఖరి తేది ఇ-వేలం సమయం ముగింపులోగా బయానాను డిపాజిట్ చేయవలెను మరియు ఆస్తి ఐడితో బయానా మొత్తాన్ని మ్యాప్/లింక్ చేయవలెను. ఏదేని సాంకేతిక సమస్యలను నివారించుటకు ముందుగానే ఆస్తి ఐడితో బయానా మొత్తాన్ని మ్యాప్/లింక్ చేయవలెను.

మొబైల్ నెం. మరియు చెల్లుబాటగు ఇమెయిల్ ఐడిని ఉపయోగించి **https://baanknet.com** నమోదు అవ్వండి. రిజిస్ట్రేషన్ మరియు లాగిన్ మరియు బిడ్డింగ్ రూల్స్ కొరకు **https://baanknet.com** హోమ్ పేజీలో ఏర్పాటుచేసిన బయ్యర్ మ్యానువల్ లింక్‌ను దర్శించండి. విచారణల కొరకు సంప్రదించవలసిన నెంబర్: 8291220220, ఇమెయిల్ ఐడి: support.baanknet@psballiance.com. బిడ్డర్లు వారి బిడ్డను దాఖలు మరియు ఇ-వేలం అమ్మకం ప్రొసీడింగ్స్‌లో పాల్గొనే ముందు వేలం అమ్మకం సవివరమైన నియమ నిబంధనల కొరకు వెబ్‌సైట్ **https://www.unionbankofindia.co.in/ auction-property/view-auction-property.aspx** మరియు **www.unionbankofindia.co.in** టెండర్స్ చూడగలరు. గెలుపొందిన బిడ్డరు ఇ-బిడ్డింగ్ ప్రక్రియ ముగిసిన తర్వాత ఇమెయిల్ ద్వారా తెలియజేయబడతారు. కాగోరు బిడ్డర్లు సంప్రదించండి: అధీకృత అధికారులు, 249/3RT, 1వ అంతస్తు, మెయిన్‌రోడ్, ఎస్ఆర్‌నగర్, హైదరాబాద్–500038, తెలంగాణ. **మొబైల్ నెం.7702398606, 9540810585.**

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(6)/ రూల్ 9(1) క్రింద చట్టబద్ధ 15 రోజుల అమ్మకం ప్రకటన
పైన తెలిపిన తేదీన ఇ-వేలం అమ్మకం నిర్వహించుట గురించి సదరు రుణం యొక్క రుణగ్రహీత/లు మరియు హామీదారు/లకు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(6)/రూల్ 9(1) క్రింద నోటీసుగా కూడా దీనిని పరిగణించవలెను.

తేది: 05-03-2025 అధీకృత అధికారి,
ప్రదేశం: హైదరాబాద్ యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, అసెట్ రికవరీ శాఖ.

సంక్షిప్తంగా..

- **మొబైల్ ఫోన్ల అప్పగింత -** బోధన్, మార్చి 10: బోధన్ పోలీస్ స్టేషన్ పరిధిలో పోగొట్టుకున్న 10 మొబైల్ ఫోన్లను సీఈఐఆర్ పోర్టల్ ద్వారా పోలీసులు రికవరీ చేశారు. వాటిని సోమవారం బాధితులకు బోధన్ పోలీస్ స్టేషన్‌లో బోధన్ టౌన్ సీఐ వెంకట నారాయణ అప్పగించారు. ఎస్సైలు, పోలీసులు పాల్గొన్నారు.
- **ఆస్తిపన్ను చెల్లించని నాలుగు షాప్‌లు సీజ్ -** బోధన్, మార్చి 10: బోధన్ పట్టణం అనిల్ టాకీస్ రోడ్డులో ఆస్తిపన్ను చెల్లించకుండా మొండికేస్తున్న యజమానులకు చెందిన నాలుగు దుకాణాలను మున్సిపల్ అధికారులు సోమవారం సీజ్ చేశారు. ఈ షాప్‌లకు సంబంధించి రూ.1,57,184 ఆస్తిపన్ను బకాయిలు ఉన్నాయని మున్సిపల్ అధికారులు తెలిపారు. పట్టణంలో ఆస్తిపన్నులు చెల్లించనివారు సకాలంలో వాటిని చెల్లించి పట్టణ అభివృద్ధికి తోడ్పడాలని మున్సిపల్ కమిషనర్ వెంకట నారాయణ కోరారు.
- **నేడు బోధన్‌లో విద్యుత్ లోకల్ కోర్టు -** బోధన్, మార్చి 10: బోధన్ పట్టణం బెల్లాల్ రోడ్డులోని టీజీ ఎన్‌పీడీసీఎల్ అసిస్టెంట్ ఇంజినీర్ కార్యాలయంలో మంగళవారం విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కార కేంద్రం (సీజీఆర్ఎఫ్ – 2) ఆధ్వర్యంలో విద్యుత్ లోకల్ కోర్టు నిర్వహించనున్నట్లు ట్రాన్స్‌కో అసిస్టెంట్ డివిజనల్ ఇంజినీర్ నగేశ్‌కుమార్ సోమవారం వెల్లడించారు. ఉదయం 10.30 నుంచి ఒంటి గంట వరకు బోధన్ టౌన్–1, బోధన్ టౌన్–2 సెక్షన్ల పరిధిలోని వినియోగదారులు విద్యుత్ సమస్యలుంటే ఫిర్యాదులు అందజేయాలని పేర్కొన్నారు.
- **హిజ్రాలపై చర్యలు తీసుకోవాలి-** మోర్తాడ్, మార్చి10: కమ్మర్‌పల్లి మండలంలో హిజ్రాల ఆగడాలు మితిమీరుతున్నాయని, వారిపై చర్యలు తీసుకోవాలని కమ్మర్‌పల్లి గ్రామ అభివృద్ధి కమిటీ సోమవారం కమ్మర్‌పల్లి ఎస్సై అనిల్‌రెడ్డికి ఫిర్యాదు చేసింది. ఎక్కడ నూతన గృహ ప్రవేశాలు, వివాహ శుభకార్యాలు జరిగినా అక్కడికి వెళ్లి వేల రూపాయలు ఇవ్వాలంటూ డిమాండ్ చేస్తూ ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఫిర్యాదులో పేర్కొన్నారు. ప్రజలను ఇబ్బందులకు గురిచేసే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై హామీ ఇచ్చారు.
- **పన్నుల వసూళ్లకు స్పెషల్‌డ్రైవ్-** మోర్తాడ్, మార్చి 10: మోర్తాడ్, కమ్మర్‌పల్లి మండలాల్లో పన్నుల వసూళ్ల కోసం అధికారులు స్పెషల్‌డ్రైవ్‌ను నిర్వహిస్తున్నారు. కమ్మర్‌పల్లి మండలం ఇనాయత్‌నగర్ గ్రామంలో ఇప్పటి వరకు రూ.లక్షా 46వేలు వసూలైనట్లు కార్యదర్శి అజయ్‌కుమార్ తెలిపారు. మోర్తాడ్ మండలం సుంకెట్ గ్రామంలో సోమవారం స్పెషల్‌డ్రైవ్ నిర్వహించగా ఒకే రోజు రూ.42,500 వసూలైనట్లు ఎంపీవో శ్రీధర్ తెలిపారు. కార్యక్రమంలో కార్యదర్శులు మహిపాల్ తదితరులు పాల్గొన్నారు.
- **విద్యుత్ అధికారుల పొలంబాట -**ఎడపల్లి, మార్చి 10: మండలంలోని ఠానాకలాన్ గ్రామంలో విద్యుత్ శాఖ బోధన్ డివిజన్ డీఈ ముక్తర్ హైమద్, ఏడీఈ ప్రభాకర్ ఆధ్వర్యంలో సోమవారం పొలంబాట కార్యక్రమాన్ని నిర్వహించారు. విద్యుత్ సమస్యలుంటే అధికారుల దృష్టికి తీసుకురావాలని రైతులు సూచించారు. ఏఈ కిశోర్‌రెడ్డి, లైన్ మెన్లు, రైతులు పాల్గొన్నారు.
- **సావిత్రిబాయి పూలేకు నివాళి-** ఎడపల్లి, మార్చి 10: మండల కేంద్రంలో అంబేద్కర్ విగ్రహం వద్ద సావిత్రిబాయి వర్ధంతిని మాజీ ఎంపీపీ శ్రీనివాస్, ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు డల్లా సురేశ్ ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించారు. ఆమె చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు.
- **బోధన్ డీఎల్పీవోగా నాగరాజు -** బోధన్ రూరల్, మార్చి 10: డివిజన్ పంచాయతీ అధికారిగా నాగరాజు సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటి వరకు ఆయన బాన్సువాడలో పని చేశారు. డీఎల్పీవోకు సిబ్బంది పుష్పగుచ్ఛం అందజేసి స్వాగతం పలికారు. అనంతరం అధికారులతో డీఎల్పీవో సమావేశం నిర్వహించారు.
- **విద్యార్థులకు దంత పరీక్షలు-** బోధన్ రూరల్, మార్చి 10: బోధన్ మండలంలోని అమ్దాపూర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో సోమవారం మేఘన డెంటల్ కాలేజీ ఆధ్వర్యంలో దంత వైద్య శిబిరం నిర్వహించారు. దంతవైద్య నిపుణులు విద్యార్థులకు దంత పరీక్షలు నిర్వహించారు. హెచ్ఎం సూర్యకుమార్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.
- **పరీక్ష అట్టల పంపిణీ-** ఆర్మూర్‌టౌన్, మార్చి11: మండలంలోని చేపూర్ జడ్పీ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి విద్యార్థులకు రోటరీ క్లబ్ ఆఫ్ ఆర్మూర్ ఆధ్వర్యంలో పరీక్ష అట్టలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో హెచ్ఎం చేతన కుమారి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.
- **ధర్నాను విజయవంతం చేయాలి-** ఆర్మూర్‌టౌన్, మార్చి10: కేంద్ర ప్రభుత్వ రైతు వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా జిల్లా కేంద్రలోని ధర్నా చౌక్ వద్ద మంగళవారం నిర్వహించనున్న ధర్నాను విజయవంతం చేయాలని ఏఐయూకేఎస్ రాష్ట్ర నాయకులు దేవారాం కోరారు. పట్టణంలోని కుమార్ నారాయణ భవన్‌లో ఏఐయూకేఎస్ రాష్ట్ర కార్యదర్శి దేవారాం సోమవారం విలేకరులతో మాట్లాడారు. సమావేశంలో నాయకులు గంగారాం, కిషన్, విజయ్ పాల్గొన్నారు.
- **మెరుగైన వైద్యం అందించాలి-** ఆర్మూర్‌టౌన్, మార్చి10: వైద్య సిబ్బంది సమయపాలన పాటిస్తూ రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని డిప్యూటీ డీఎంహెచ్‌వో రమేశ్ అన్నారు. గోవింద్‌పేట్ పీహెచ్‌సీని సోమవారం ఆయన తనిఖీ చేశారు. ఆయన మాట్లాడుతూ దవాఖాన పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలన్నారు.
- **పాఠశాలకు కంప్యూటర్, ప్రింటర్ అందజేత -** బాల్కొండ, మార్చి 10: చిట్టాపూర్‌కు చెందిన పారిశ్రామికవేత్త, వసంత టూల్స్, క్రాఫ్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ ఏనుగు దయానందరెడ్డి తాను చదువుకున్న బాల్కొండ జడ్పీహెచ్ఎస్‌కు ఐదు కంప్యూటర్లు, ఒక ప్రింటర్‌తోపాటు నెట్‌వర్క్ కేబుల్, నెట్‌వర్క్ స్విచ్, ఉపాధ్యాయులకు 25ఎస్ టైప్ కుర్చీలను అందించారు. ఆయనకు హెచ్ఎం, ఎంఈవో బట్టు రాజేశ్వర్ కృతజ్ఞతలు తెలిపారు. ఉపాధ్యాయులు పాల్గొన్నారు.
- **విద్యార్థినికి అభినందన-** ముప్కాల్, మార్చి 10: మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయ ఎనిమిదో తరగతి విద్యార్థిని ఉత్తూరి వర్ష ఇన్‌స్పైర్ (స్మార్ట్ గ్లూకోస్ స్టాండ్) అవార్డును సొంతం చేసుకుంది. జిల్లా కేంద్రంలో నిర్వహించిన సైన్స్‌ఫేయిర్‌లో వివిధ పాఠశాలల విద్యార్థులు తమ ప్రయోగాలను ప్రదర్శించారు. విద్యార్థిని వర్షను, గైడ్ టీచర్ శ్యామలను ఎంఈవో రవికుమార్, ఎస్‌వో ఆర్.వినోద సోమవారం అభినందించారు. అనంతరం ప్రభుత్వం అందించిన 193 బెడ్‌షీట్లను కేజీబీవీ విద్యార్థినులకు ఎంఈవో రవి కుమార్ అందించారు.
- **13 నుంచి ధర్మారం రైల్వేగేటు మూసివేత-** నవీపేట, మార్చి 10: మండలంలోని ధర్మారం 189ఏ రైల్వే లెవల్ క్రాసింగ్ గేటును ఆర్‌యూబీ నిర్మాణ పనుల్లో భాగంగా ఈనెల 13 నుంచి మూసి వేస్తామని సికింద్రాబాద్ రైల్వే బ్రిడ్జి సెక్షన్ ఇంజినీర్ పి.రవి ప్రకాశ్ సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. పనులు పూర్తయ్యే వరకు ఈ మార్గం గుండా రాకపోకలు నిలిపివేస్తున్నట్లు తెలిపారు.
- **పన్నుల వసూళ్లు పూర్తి చేయాలి-** ఏర్గట్ల, మార్చి 10: అన్ని గ్రామాల్లో ఇంటి పన్నుల వసూళ్లను వంద శాతం పూర్తి చేయాలని ఎంపీవో శివచరణ్ అన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో జీపీ కార్యదర్శులతో సోమవారం ఆయన సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ.. ఎండలు పెరుగుతున్న నేపథ్యంలో తాగునీటి ఇబ్బందులు రాకుండా చూడాలని, దోమల బెడద నివారణకు ఫాగింగ్ చేయాలని కార్యదర్శులకు సూచించారు. సమావేశంలో పంచాయతీ కార్యదర్శులు జాకీర్, రామకృష్ణ, రవి, భోజన్న, రాకేశ్, సంధ్య పాల్గొన్నారు.

ఘనంగా మహిళా దినోత్సవం

మోర్తాడ్, మార్చి 10: కమ్మర్‌పల్లి మండలం చౌట్‌పల్లి గ్రామంలో సోమవారం మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా పాఠశాలలో పనిచేస్తున్న మహిళా ఉపాధ్యాయులు వర్ష, శ్రీలత, మమత, లత తదితరులను హెచ్ఎం ఆంథ్రయ్య, ఉపాధ్యాయులు సన్మానించారు.


టీచర్లను సన్మానిస్తున్న ఉపాధ్యాయులు